

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 22, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జివోవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని వేమరెడ్డితోట వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ దేవస్థానంలో ఆదివారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ పర్వదినం సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీరామనవమి కంటే ముందుగానే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర

- మంత్రి ఆనం
- నెల్లూరు రూరల్‌లో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి 240 అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి ఆనం
- స్వశక్తితో ఎదిగిన నాయకుడు కోటంరెడ్డి.. కోటంరెడ్డి సోదరులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం
- జనగణన పూర్తయ్యాక మూడు అసెంబ్లీ నియోజకవర్గాలుగా నెల్లూరు
- ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు రూరల్, మార్చి 22, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని పడారుపల్లిలో అభివృద్ధి పనుల జాతరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుల సమిష్టి కృషితో రూ.27 కోట్ల వ్యయంతో చేపట్టిన 240 అభివీద్ధి పనులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీకి కోటంరెడ్డి సోదరులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ**

శ్రీరామనవమి ముందుగానే నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పనుల జాతర ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రశంసించారు. నెల్లూరు రూరల్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, ఇది ఇకప్పుడు తాను ప్రాతినిత్యం వహించిన రావూరు నియోజకవర్గ పరిధిలో భాగమని గుర్తు చేశారు. ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రూరల్ అభివృద్ధిలో అందరం భాగస్వాములమవు తామని స్పష్టం చేశారు. నగరాభివృద్ధి కోసం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమన్వయంతో మేయర్, డిప్యూటీ మేయర్ నిధులను సమీకరించి నగర కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచాలని సూచించారు. దేవాదాయ శాఖ పరంగా రూరల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, 29 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ప్రతి నెల రూ.10వేలు చొప్పున సహాయం అందిస్తున్నామని చెప్పారు. నాలుగు పురాతన ఆలయాల పునర్నిర్మాణానికి రూ.104.0 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. శ్రీ వాణి ట్రస్టు ద్వారా కొత్త ఆలయాల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర వ్యాప్తంగా 5వేలకు పైగా ఆలయాలను రూ.700 కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. 2027లో గోదావరి, 2028లో కృష్ణ పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, పింఛన్లు పెంచి ప్రతి నెల ఇంటికే పంపిస్తున్నామని, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఏడాదికి రూ.20వేలు అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దివ్యాంగులకు కూడా ఉచిత ప్రయాణం కల్పించామని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి సంక్షేమాన్ని కొనసాగిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. పోర్టుల నిర్మాణం ద్వారా మత్స్యకారులను ఆదుకుంటున్నామని, ప్రతిపక్షాలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. రైతాంగానికి అండగా జిల్లాలో 161 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఇప్పటికే 18,013 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎంత ధాన్యం ఇచ్చినా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే స్పష్టం చేశారని అన్నారు. రాష్ట్రంలో జనగణన అనంతరం డీలిమిటేషన్ ప్రకారం అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉందని, నెల్లూరు మూడు నియోజక వర్గాలుగా మారే అవకాశం ఉందని సూచించారు. కష్టపడి పని చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. 2029 నాటికి తన రాజకీయ ప్రస్థానం 46 సంవత్సరాలు పూర్తవుతుందని, సుదీర్ఘ కాలం పాటు ప్రజల మధ్య గడుపుతూ ఎటువంటి మచ్చ లేకుండా రాజకీయ జీవితం కొనసాగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్వయం కృషితో ఎదిగిన నాయకుడని, కోటంరెడ్డి సోదరులతో తనకు సోదర భావం ఉందని, వారి భవిష్యత్తుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు.

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ**

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక శైలి కలిగిన నాయకుడని, అదే శైలిలో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశారని ప్రశంసించారు. పడారుపల్లికి రావడం ఆనందంగా ఉందని, రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల పెద్ద పెద్ద పరిశ్రమ రానుందని, దాని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.613 కోట్లు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో భూగర్భ డ్రైనేజీకి రూ.500 కోట్లు, ప్రస్తుతం రూ.140 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

**ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ**

రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నా యని తెలిపారు. రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భారీ పెట్టుబడులకు ఆకర్షిస్తున్నామని, క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు సీఎం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో పూర్తి చేసిన టెండర్ దశలో ఉన్న, ప్రారంభించబోయే పనులు కలిపి రూ.613 కోట్ల వరకు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా యని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్, కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కొండాయపాలెం గేట్, బీవీ నగర్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జ్‌కు రూ.31 కోట్లు మంజూరు చేసినట్లు త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడ్కో చైర్మన్ అజయ్, నగర మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మేయర్ భానుశ్రీ, స్థానిక కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వెటరన్ రన్నర్ రామ సుబ్బమ్మకు వీపీఆర్ దంపతుల సన్మానం



**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త -వైద్యం** కావలికి చెందిన 80 ఏళ్ల బామ్మ, వెటరన్ రన్నర్ రామ సుబ్బమ్మను నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. ఆదివారం నెల్లూరులోని వీపీఆర్ నివాసానికి చేరుకున్న ఆమెను వీపీఆర్ దంపతులు ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆమె జాతీయ స్థాయిలో సాధించిన పథకాలు చూసి వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ వయసులో జాతీయ స్థాయిలో 32 స్వర్ణ, 14 సిల్వర్, 3 బ్రాంజ్ పథకాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఇలాంటి వారు ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. సందర్భంగా రామ సుబ్బమ్మ తనకు ప్రభుత్వం తరుపున ఇల్లు కేటాయించేలా చూడాలని ఎంపీ దంపతులకు విజ్ఞప్తి చేయగా వారు తప్పకుండా ఇల్లు కేటాయించేలా ప్రయత్నిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామ సుబ్బమ్మ కుమారులు మహేష్, కుమార్తె జయలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యధాతధంగా మంత్రి ఆనం అనంతసాగరం షెడ్యూల్

పర్యటనలో స్వల్ప మార్పు



**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త :** మార్చి 23న సోమవారం నాటి పర్యటన యథాతథం.. స్వల్ప మార్పుతో నెల్లూరు జిల్లా పర్యటన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 23న ప్రతిపాదిత షెడ్యూలు అనంతసాగరం మండలంలో పంట నష్టాల పరిశీలన ఉదయం 9 గంటలకు గుడిగుంట, చిలకలమర్రి, మంగుపల్లి, కామి రెడ్డిపాడు ప్రాంతాల్లో పరిశీలించి 11 గంటలకు అనంతసాగరం మండలపరిషత్ కార్యాలయంలో సంబధిత అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.00 గంటలకు నెల్లూరు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే 2025-26 రబీ (లేట్ ఖరీఫ్)ధాన్యం సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొంటారు.

## పసుపు జాతరను తలపించిన టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం



నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త -వైద్యం పసుపు జాతరను తలపించిన టీడీపీ పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం జరిగింది. జిల్లా నలుమూలల నుండి ప్రమాణ స్వీకార మహోత్సవానికి తరలివచ్చిన టీడీపీ శ్రేణులు. పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు హాజరు కావడంతో కిటకిటలాడిన తెలుగుదేశం కార్యాలయం. కోలాహలంగా మారిన మినీ బైపాస్ రోడ్డు. ఈ కార్యక్రమంలో టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వరరెడ్డిలతో పాటు టీడీపీ జిల్లా కమిటీ చేత ప్రాణ స్వీకారం చేయించిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

## ఆక్రమణలో బోరు.. స్పందించరా సారూ..!



**కోవూరు, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా క్రాష్ ప్రోగ్రామ్ కింద ప్రతి మండలంలో ఉన్న బోర్లకు సంబంధిత బోరు మెకానిక్ ద్వారా మరమ్మతులు చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోవూరు పంచాయతీ పరిధిలోని కొత్తూరు రామమందిరం రోడ్డులో ఉన్న ఒక బోరును ఆ ఇంటి యజమానికి తన తోటకు సంబంధించి ప్రహరీగా ఏర్పాటు చేసుకుని ఆ ప్రహరీలో పంచాయతీకి సంబంధించిన బోరును కలిపివేసుకున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు బోరు వాటర్‌ను ఈ ప్రాంత వాసులు తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరుకు మోక్షం కలిగించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

## అజీజ్ బాయ్ నివాసంలో మంత్రి ఆనం



**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త -వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాతృమూర్తి అన్వర్ జాన్ ఇటీవల స్వర్గలోక ప్రాప్తి పొందారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన ప్రగాఢ సానుభూతి తెలిపి నెల్లూరులోని అజీజ్ నివాసంలో పరామర్శించారు యావత్ ముస్లిం లోకానికి అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో దైవ సన్నిధి చేరిన అన్వర్ జాన్ కి స్వర్గలోక ప్రాప్తి కలగాలని భగవంతుని ప్రార్థించామన్నారు. తమకెంతో ఆత్మీయుడైన అజీజ్‌భాయ్ తల్లిని కోల్పోవడం బాధాకరమన్నారు.

## బీదా రవిచంద్రను, ఎం.వి శేషయ్యను సన్మానించిన పుట్టా సుబ్రమణ్యానాయుడు



**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త** జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు ప్రమాణస్వీకారం చేసిన బీదా రవిచంద్రను, పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన మొగళ్లూరు వెంకట శేషయ్యను జొన్నవాడ దేవస్దానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు శాలువాల కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పుట్టా సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు బీదారవిచంద్ర తనకు చిరకాల మిత్రుడని, అలాగే ఎం.వి శేషయ్య కూడా తనకు మంచి మిత్రులని ఆయన తెలిపారు. వారు ప్రమాణస్వీకారం చేయడం ఆదనంగా ఉందని అన్నారు. అలాగే బుచ్చి టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షులు బత్తల హరికృష్ణా, వల్లూరు రాఘవరెడ్డి తదితరులున్నారు.

## ఎమ్మెల్యేచే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




**వింజమూరు, మార్చి 22, ప్రభాతవార్త** వింజమూరు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. నియోజకవర్గంలో వివిధ మండలాలకు చెందిన 120 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1 కోటి పైగా సీఎం సహాయనిధి సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సహాయాన్ని అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపించింది. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంట్ను కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పెద్ద ఆధారంగా నిలుస్తోందని ఈ కార్యక్రమం మరో సారి రుజువుచేసింది. చెక్కులు అందుకున్న అనేక మంది లబ్ధిదారులు తమ కష్ట సమయంలో ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక తోడ్పాటు తమ కుటుంబాలకు వెలుగునిచ్చిందని, కూటమి ప్రభుత్వం నిజంగా ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజల కష్టాలను తమ కష్టాలుగా భావిస్తూ ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజల ఆరోగ్య భద్రత, వైద్య అవసరాలు, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సాధ్యమైనంత త్వరగా సహాయం అందించే దిశగా కృషి జరుగుతోందన్నారు. వైద్య చికిత్స ఖర్చులు భరించలేదని పరిస్థితుల్లో ఉన్న ఎన్నో కుటుంబాలు సీఎం సహాయనిధి ద్వారా అందిన సాయంతో మళ్లీ కోలుకుని సాధారణ జీవన విధానంలోకి అడుగుపెడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయగిరి నియోజకవర్గంలో సీఎం సహాయనిధి ద్వారా ఇప్పటి వరకు 7.66 కోట్లు రూపాయలను లబ్ధిదారులకు అందించామని ఆయన వెల్లడించారు. ఇది ప్రజా సేవ పట్ల ప్రభుత్వ నిబద్ధత నిదర్శనమని, పేదల ఆరోగ్యం, ప్రాణ రక్షణ విషయంలో ప్రభుత్వం ఎంతగానో చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలే ప్రభుత్వ ప్రాధాన్యతగా భావిస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సా రెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, గురజాల గోపి, కేవస్ నాయుడు, పూసల వెంగప నాయుడు, బిజ్జం కృష్ణారెడ్డి, ఎమ్మెస్ నాయుడు, దిద్దగుంట శ్రీనివాస్‌రెడ్డి, కొప్పోలు కొండలరావు, తిరుపతి ఆచారి, కోడూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, అంబటి ఈశ్వర్‌రెడ్డి, దొరస్వామి నాయుడు, ఎనిమిది మండలాల కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తమిళ బోటు పట్టివేత



**బిట్రగుంట మార్చి 22 ప్రభాతవార్త** జువ్వలదిన్నె, ఇస్కపల్లి మధ్యసముద్ర తీరం కు సుమారు 4 కి.మీ దూరంలోఆదివారం బోట్ పెట్రోలింగ్ ట్రయల్ రన్ చేస్తున్నపుడు మన తీర జలాల్లోకి అక్రమ ప్రవేశం చేసి ఫిషింగ్ చేస్తున్న ఐఎన్‌డి టిఎన్ 02 ఎంఎం 86 అను నెంబర్ గల తమిళనాడు ఫిషింగ్ బోట్ గుర్తించి సదరు బోట్ జువ్వల దిన్నె హార్బర్ వద్దకు చేర్చడం జరిగింది. ఈపెట్రలోలింగ్ లో కావలి రూరల్ సి ఐ పాపా రావు, టీమ్ కమీషనర్ ఫిషరిష్ రమా శంకర్ నాయక్, ఫిషరీస్ జె డి శాంతి, ఏ డి ఫిషరీస్ చాంద్ బాషా, ఎస్ డి పి ఓ కావలి, డి ఎస్ పి మెరిన్ బాలి రెడ్డి, ఇసకపల్లి సి ఐ శేషయ్య, కావలి రూరల్ ఎస్ హెచ్ ఓ రాజేశ్వర రావు ఎస్ ఐ లు బిట్రగుంట, దగదర్తి, మెరిన్,తహసీల్దార్ అల్లూరు, లష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తీరం వెంబడి గస్తీ పడవను పూర్తి సెక్యూరిటీతో ఏర్పాటు


- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుండి తీరం వెంబడి 22 కి.మీ లోబడి గస్తీ
- రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 22, ప్రభాతవార్త** రేపటి నుండి జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నుండి తీరం వెంబడి 22 కి.మీ లోబడి గస్తీ పడవను పూర్తి సెక్యూరిటీతో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర మత్స్య శాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మత్స్యశాఖ కమిషనర్ రామ్ శంకర్ నాయక్ మత్స్యశాఖ అధికారులు పోలీసు, రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం ఆయన మాట్లాడుతూ ఎప్పటినుంచో మన రాష్ట్రంలోని టెరిటోరియల్ వాటర్ లోకి చొరబడి పాండిచ్చేరి, తమిళనాడు నుంచి హై స్పీడ్ మరబోట్లు ద్వారా మత్స్య సంపదను తీసుకువెళ్లడం జరుగుతున్నదని దానిని నివారించేందుకు టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎప్పటినుంచో ఈ వివాదం ఉన్నదని, శాఖల మధ్య సమన్వయ లోపం ద్వారా కొంత జాప్యం ఏర్పడిందని దాని నివారించి నేడు మెరైన్ పోలీసు నుంచి ఒకళ్ళు రెవెన్యూ మరియు మత్స్య శాఖ నుంచి ఒకరు అటవీ శాఖ నుంచి ఒకరు, స్థానిక ఫిషర్మెంట్ సొసైటీ నుంచి ఒకరితో వెరసి నలుగురితో టాస్క్ ఫోర్స్ టీమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ టాస్క్ ఫోర్స్ టీము రేపటి నుంచి పూర్తి రక్షణ వలయంలో తీరం వెంబడి గస్తీని ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంపదను పరిరక్షించుటలో భాగంగా తీరం నుంచి 22 కిలో మీటర్లు వరకు మన సముద్ర జలాలు ఉంటాయని దాని పరిధిలోపలనే శ్రీహరికోట నుంచి బాపట్ల వరకు నిరంతరం గస్తీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మత్స్యశాఖ జేడీ శాంతి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిల్లో ఆకస్మిక తనిఖీలు

- వ్యభిచారం నిర్వహిస్తున్న యువతీ యువకులు అరెస్ట్



**నెల్లూరు క్రైమ్, మార్చి 22, ప్రభాతవార్త:** నెల్లూరు పట్టణంలోని చిన్నబజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కొన్ని లాడ్జిలలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అందిన విశ్వసనీయ సమాచారం పై జిల్లా ఎస్.పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు, టౌన్ ఏఎస్‌పి దీక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో భాగంగా మానస, పీఎస్‌కే, పీవీకే సాయి లాడ్జిలలో తనిఖీలు చేపట్టగా, వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా 14 మంది మహిళలు, 17 మంది పురుషులు, 5 మంది హోటల్ సిబ్బంది కలిపి మొత్తం 36 మందిని అదుపులోకి తీసుకుని, వారి పై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా వారి వద్ద నుంచి 27 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. లాడ్జి నిర్వాహకుల పాత్రపై కూడా దర్యాప్తు కొనసాగు తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. పట్టణంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్.పి అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లికి వెండి కళ్ళు బహుకరణ



**మనుబోలు మార్చి 22 ప్రభాతవార్త :** మనుబోలు మండలం వడ్లపూడి పంచాయితీ గొట్లపాళెం గ్రామంలోని శ్రీ అంకమ్మ తల్లి ఆల యంలోని అమ్మవారికి అదే గ్రామానికి చెందిన బడుగు అంకయ్య గౌడ్ కాంతమ్మ దంప తులు 25 వేలు విలువ చేసే వెండి కళ్ళను బహుక రించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యే కంగా పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరిం చారు.

## సగం కాలిన మృతదేహం

### - 12 గంటల్లోగా మృతుడి వివరాలు సేకరించిన నవాబుపేట పోలీసులు



**నెల్లూరు క్రైమ్, మార్చి 22, ప్రభాతవార్త:** నెల్లూరు నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహంను స్థానిక బోడిగాడి తోట ప్రాంతంలో స్థానికులు గమనించి నవాబుపేట పోలీసులకు సమాచారం అందించారు. సగం పైబడి కాలిపోయిన మృతదేహాన్ని గుర్తించి ఆనవాళ్ళ కోసం నవాబుపేట పోలీసులు ప్రయత్నించారు.మృతదేహం సగం పైబడి కాలిపోయి ఉండడం, హత్య లేదా ఆత్మహత్య తెలియని సందిగ్ధంలో నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి సమీపంలో దొరికిన సిమ్ కార్డు తదితర ఆనవాళ్ళతో మృతుని వివరాలు సాధించగలిగారు. ఈ సంఘటన వివరాలను నగర ఏఎస్పి దీక్ష వెల్లడించారు. వివరాలలోకి వెళితే.. మహారాష్ట్రకి చెందిన విక్రాంత్ రవికాంత్ మెష్రామ్ (22 ) 20వ తేదీ రాత్రి తన నివాసం నుండి అదృశ్యమయ్యాడు. దీనిపై ఈ నెల 21న నాగ్‌పూర్ జిల్లా బుటిబోరి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆదివారం ఉదయం సుమారు 7 గంటలకు నెల్లూరు నగరంలోని బొడిగాడితోట శ్మశానవాటిక సమీపంలో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికులు డయల్ 112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే నవాబుపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఫోన్, జియో సిమ్ కార్డు ఆధారంగా సాంకేతికంగా విచారణ చేపట్టిన పోలీసులు, ఆ సిమ్ ద్వారా కుటుంబ సభ్యులను సంప్రదించి మృతుడి గుర్తింపును విజయవంతంగా నిర్ధారించారు. ఈ సందర్భంగా నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష మాట్లాడుతూ పోలీసుల సమన్వయం, వేగవంతమైన సాంకేతిక దర్యాప్తు వల్ల ఈ కేసులో మృతుడి వివరాలు త్వరితగతిన గుర్తించగలిగామన్నారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన నవాబుపేట పోలీసుల పనితీరును ఏఎస్పీ అభినందించారు.

## నూతన ఎంపీడీవో కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**ఉదయగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవన ప్రారం భోత్స వాన్ని సోమవారం ఉదయం 10గంటలకు ఉదయగిఇ నియో జకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరవుతున్నారని ప్రారం భోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల కిరణ్ బాబు చౌదరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు శ్రేయోభిలాషులు కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆయన చేసే అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## ఎలుకల మందు తిని వ్యక్తి మృతి



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** మనస్థాపంకు గురై ఎలుకల మందు తిని ముసునూరులోని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకొంది. రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలి లావున్నాయి. కావలి మండలం ముసునూరులోని ముస్లిం కాలనీకి చెందిన ముచ్వేల నాగరాజు(44) అతని భార్య తిరుపతమ్మ టీచర్స్ కాలనీలో ఓ గార్మెంట్‌లో పనిచేసేవారు. ఇతనికి పిట్స్ ఉండడంతో అప్పుడ ప్పుడు మద్యం అలవాటు ఉండేది. అయితే భార్య పిట్స్ వ్యాధికి తోడు మద్యం అలవాటును తగ్గించు కోవాలని చెప్పడంతో మనస్తాపంకు గురైన నాగరాజు శుక్రవారం ఇంటిలోని ఎలుకల మందు తిని ఆపస్మారక స్థితికి చేరుకొన్నాడు. దీంతో గమనించిన స్థానికులు 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యంకోసం చెన్నైకు తీసుకొని వెళ్ళగా ఓ ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ ఆదివారం మృుతి చెందాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమాదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనాధ శిశువు సంబంధించి తల్లిదండ్రుల అన్వేషణ



**నెల్లూరు సిటీ,మార్చి 22, ప్రభాతవార్త :** జిల్లాలోని ఒక అనాధ మగ శిశువు ప్రభుత్వ శిశు గృహలో సంరక్షణలో ఉన్నాడని స్త్రీ, శిశు సంస్థ ముఖ్య కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశువుకు జన్మనిచ్చిన తల్లి దండ్రులు ఈ ప్రకటన వెలువడిన 30 రోజులలోగా సరైన సాక్ష్యా ధారాలతో అధికారులను సంప్రదించాలని, ఒకవేళ నిర్దేశించిన గడువు లోగా ఎవరూ రాకపోతే, ఆ శిశువును అధికారికంగా అనాధ శిశువుగా ప్రకటించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తతకు ఇవ్వడం జరుగు తుంది. శిశువు గురించి ఏదైనా సమాచారం తెలిసినా లేదా సంబం ధిత వ్యక్తులైనా సంప్రదించవచ్చున్నారు. ఇతర వివరాలకు స్త్రీ,శిశు అభివృద్ధి సంస్థ, రెవిన్యూ కాలనీ, ఎ.కె. నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా. 08612355477, 9000789793. వారిని సంప్రదించాలని కోరారు.

## శకునాలపల్లి వ్యవసాయ బాలిలో మృతదేహం



**ఉదయగిరి, మార్చి 22, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని శకునాలపల్లి గ్రామం నందు ఊరు ఎంబడి వ్యవసాయ బావిలో ఆదివారం నాడు మృతదేహం బయటపడింది. వ్యవసాయ పనుల కోసం పొలాల్లోనికి వెళ్తున్న స్థానికులకు బావిలో నుంచి దుర్వాసన వస్తుండడం గమనించి బావి దగ్గరకు వెళ్లి చూడగా దట్టమైన పాచి, తీగ మొక్కల మధ్యలో బోర్ల పడి చెయ్యి మాత్రమే బయట ఉన్న మృతదేహం కనిపించింది. విషయాన్ని గ్రామస్తులు పోలీసులకు తెలియపరిచారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గ్రామస్తుల సహకారంతో మృతదేహాన్ని వెలికి తీసి వివరాలను నమోదు చేసుకున్నారు. చనిపోయిన వ్యక్తి శకునాలపల్లి గ్రామానికి చెందిన మన్నేపల్లి మాల్యాద్రిగా గుర్తించారు. ఈయన వయసు 61 సంవత్సరాలుగా గుర్తించిన పోలీసులు సంఘటనా స్థలంలో వివరాలు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉదయగిరికి తరలించారు. మాల్యాద్రి ఈనెల 16వ తేదీ నుంచి కనిపించలేదని గ్రామస్తులు తెలియజేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతికి గల కారణాలు తెలుసుకుంటున్న పోలీసులు.

## రాజకీయాలకు అతీతంగా పని చేసుకుందాం

### నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే కాకర్ల సురేష్





**కలిగిరి మార్చి 22 ప్రభాతవార్త** ఎన్నికల సమయంలోనే రాజ కీయాలు ఎన్నికలు అయిపోయిన తరువాత రాజకీయాలకు అతీ తంగా అందరం కలిసి పని చేసుకోని మండలాన్ని,గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. సోమవారం కలిగిరి ఎం పిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపిడిఒవో అద్యక్షతన జరిగిన సమావేశానికి ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.మండలానికి వచ్చి ఎమ్మెల్యే సురేష్ కి మండలాద్యక్షు రాలు మండల పార్టీ కన్వీనర్ మండల అధికారులు సిబ్బంది,ఎంపిటిసి సర్పుంచ్‌లు, ఘనం గా స్వాగతం పలికారు. అనంతరం ఎం పిడిఒ కార్యాలయంలో సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు సర్పంచ్‌లకు పదవి కాలం ఏఫ్రిల్ 2తో ముగు స్తుందని అన్నారు. సర్పుంచులు తరువాత కూడా అధికారులు కలుపుకొని అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలన్నారు. సర్పంచ్ పదవి ఎంతో ఉన్నతమైనదని ఎమ్మెల్యే తెలిపారు. కలిగిరి మండలాద్యక్షురాలు మెట్టుకూరి శిరీషా మాట్లాడుతు సర్పంచ్‌లు పదవి కాలం పూర్తివుతున్న సందర్భంగా ప్రతి సర్పంచ్ అదే భాద్యతతో పనిచేస్తు సంఘం మంచి పేరు సంపాదించుకొని పది కాలాలపాటు పేరు నిలబెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లను ఎమ్మె ల్యేలను ఎంపిపి,జడ్‌పిటిసి ఘనంగా సత్కరించారు. ఈక్రమంలో నే జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా అవార్డు పొందిన కలిగిరి ఎంఈఒ సురేష్‌ని, అదే విధంగా ఉత్తమ పశువైద్యశాఖ అధికారిగా అవార్డు అందుకున్న మరో అధికారిని, ఎంపిపి శిరిషారెడ్డిని, ఎంపిడిఓ ప్రత్యక్షను ఎమ్మెల్యే మిగిలిని సభ్యులు ఘనంగా సత్కరించారు. ఎంపిపి శిరిషారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పూసాల వెంగమనాయుడు,కలిగిరి జడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రి, ఎంపిటిసిలు సర్పంచ్‌లు,అధికారులు పాల్గోన్నారు.





## ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే ధ్యానంతో పాటు జ్ఞానం అవసరం

### - డాక్టర్ గోపాలకృష్ణ



**గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త :** ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే ధ్యానంతో పాటు జ్ఞానం అవసరమని డాక్టర్ గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం బుద్ధా పిరమిడ్ ధ్యాన ఆశ్రమం సౌజన్యంతో డా. గోపాలకృష్ణ స్పిరిచ్యువల్ టాబ్లెట్స్ రీసర్స్ పౌండేషన్ పౌండర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చాణిక్య అడ్మినిస్ట్రేషన్ వర్క్ షాప్ రెండవ రోజు జయప్రదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోను ఒక లీడర్ ఉంటాడని ఆ లీడర్‌షిప్ క్వాలిటీస్‌ను ఇలాంటి వర్క్ షాప్స్ ద్వారా నేర్చుకొని దానిని నిజ జీవితంలో ఆచరించినప్పుడు ఉన్నత స్థితికి ఎదుగుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపినాథ్, దేవరాజులు, నాగమణి, ఉదయలక్ష్మి, శ్రీలత, ఉదయ, రాష్ట్ర నలుమూల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**నెల్లూరు క్రైమ్, మార్చి 22, ప్రభాతవార్త:** నగరంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న సంతపేట సీఐ వైవి సోమయ్య మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 55 నుండి 60 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతుడు గల్ల లుంగి చొక్కా ధరించి ఉన్నాడు. మృతు నికి సమీపంలో విషపు గుళికలను పోలీసులు గుర్తిం చారు.దీన్నిబట్టి మృతుడు ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు ప్రాథమిక నిర్ధార ణకు వచ్చారు .మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## ప్రతి బొట్టును ఒడిసి పడదాం



**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త :** ప్రతి నీటి బుట్టును బడిసి పట్టి భావితరాలకు అందించాల్సిన బాద్యత మనందరిపైన ఉందనిలీ గ్రంధాలయ పాలనాధికారి ఏ.నరసింహారావు అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ శాకా గ్రంధాలయంలో ఆదివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నీటి పొదుపు నినాదంగా కాకుండా విధానంగా మారాలన్నారు. నీటి సంరక్షణపై బాల్యంలోనే పిల్లలకు తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలలు కశాశాలలో నీటి పొదుపుపై పాఠలే కాకుండా ప్రాజక్టులు నిర్వహించి శాస్త్రీయ అవగాహన పెంపొందించాలన్నారు. ఈ ఏడాది జల దినోత్సవ ఇతి వృత్తంగా నీరు ప్రవహిస్తే సమానత్వం పెరుగు తుంది. అనే దీమ్‌జనంలోకి తీసుకువెళ్లాలన్నారు. అకాల వర్షాలు, వాతావరణంలో మార్పులు,అధిక ఉష్ణో గ్రతల వలన భూగర్బ జల మట్టం తరిగిపోయి ఆందోళన కర స్ధాయిలకు పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, మరియు సామాజికవేత్తలు గండికోట సుధీర్ కుమార్,తాటిపర్తి వెంకటేశ్వర్లు, ప్రవీణ్, పచ్చారి వెంకటేశ్వర్లు, విద్యార్ధులు పాల్గోన్నారు.

# మత్స్యకారులకు అన్యాయం చేస్తే ఊరుకోం : కాకాణి

**బోట్ల అపహరణ వెనుక నారా లోకేష్**

**ఎంపీ బీఎంఆర్ సహా టీడీపీ నాయకుల కుట్ర**

**నెల్లూరు కలెక్టరేట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర ప్రణాళిక**

**మత్స్యకారులకు అన్యాయం చేసినోళ్లని వదిలిపెట్టం**

**తీవ్రంగా హెచ్చరించిన నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

నెల్లూరు లోని పార్టీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మీడియా సమావేశంలో ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, పార్టీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్, మత్స్యకార గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు అండగా నిలవాల్సిన పోలీసులే బెదిరించి వేధిస్తున్నారు మత్స్యకారుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారులకు వైయస్ జగన్ ఇచ్చిన ఆస్తి హార్బర్ ప్రైవేటీకరణతో మళ్లీ వారి జీవితాలను ఆగం చేస్తున్నారు మత్స్యకారులకు వైయస్సార్సీపీ అండగా నిలబడి పోరాడుతుంది స్పష్టం చేసిన వైయస్సార్సీపీ నాయకులు కాకాణి, మేరుగ మురళీధర్, రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మత్స్యకారుల ఆధీనంలో ఉన్న తమిళ జాలర్ల బోట్లను వారికి చెప్పకుండా అపహరించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఎంపీ బీదా మస్తాన్ రావు సహా టీడీపీ నాయకుల ప్రమేయం ఉందని తోటయ్య వీడియోనే సాక్షిగా రుజువైందని, ఆ బోట్లను తక్షణం తెచ్చి యథాస్థానంలో ఉంచాలని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. నెల్లూరులో జిల్లాలోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ నాయకులు రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేరుగ మురళీధర్ లతో పాటు మత్స్యకార నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బోట్ల అపహరణకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రణాళిక రూపొందించారని, దీనికి ముఖ్యమంత్రి సహా, మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర, జిల్లా ఎస్పీ, కావలి డీఎస్పీ, సీఐ అందరూ సమాధానం చెప్పాలన్నారు. మత్స్యకారులకు వైయస్సార్సీపీ అండగా నిలబడి పోరాడుతుందని, వైయస్ జగన్ గారు సీఎం అయ్యాక ఈ కుట్రపై పూర్తిగా విచారణ జరిపి దాని వెనుక ఇంకా ఎవరెవరున్నారో వాళ్లందర్నీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

మత్స్యకారుల కష్టాలను చూసి చలించిపోయి వారి కోసం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం దాన్ని ప్రైవేటీకరించడం దారుణమన్నారు. ఫిషింగ్ హార్బర్ భూముల్లో 30 ఎకరాలు సాగర్ డిఫెన్స్‌కి కేటాయించడం మత్స్యకారుల కడుపుకొట్టడమేని మండిపడ్డారు. మత్స్యకారులకు వైయస్సార్సీపీ అండగా ఉంటుందని, వారి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే సమావేశం నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్ స్పష్టం చేశారు.

**టీడీపీ నాయకులే కుట్ర చేసి తరలించారు**

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నెల్లూరు జిల్లాలో మత్స్యకారుల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోంది. తమిళనాడు ప్రాంతం నుంచి వచ్చి మన జలాల్లోకి ప్రవేశించి మన మత్స్యసందపను దోచుకునిపోతున్న బోట్లను జాలర్లతో సహా మన మత్స్యకారులు ప్రాణాలకు తెగించి పట్టుకున్నారు. 4 మెకనైజ్డ్ బోట్లను మన ఆధీనంలోనే ఉంచుకోవడం జరిగింది. అయితే తమిళ జాలర్లతో కుమ్మక్కైన టీడీపీ నాయకులు, మన వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఆ బోట్లను విడిపించారు. ఇది రాజకీయాలకు అతీతంగా డీల్ చేయాల్సిన అతి సున్నితమైన ఈ అంశం. అందుకే మొన్న జువ్వలదిన్నె ప్రైవేటీకరణపై చేపట్టిన నిరసన సందర్భంగా కూడా ఈ విషయాన్ని వైయస్సార్సీపీ నాయకులెవరూ ప్రస్తావించలేదు. టీడీపీ నాయకుల సాయంతో పట్టుకెళ్లిన బోట్లను పోలీసుల సాయంతో తిరిగి యథాస్థానంలో తెచ్చి పెడతారని మూడు రోజులుగా చూశాం. కానీ దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ఒకరిపైఒకరు చెప్పుకుంటూ మాకేమీ పట్టదన్నట్టు టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారు.

**వీడియో సాక్షిగా టీడీపీ కుట్ర బట్టబయలు**

నిబంధనల ప్రకారం మెకనైజ్డ్ బోట్లతో 22.2 నాటికల్ మైళ్ల దూరంలో వేట కొనసాగించాలి. కానీ తమిళ జాలర్లు తీరప్రాంతం వరకూ వచ్చి మనవాళ్లు కట్టుకున్న వలలను తెంచి పడేసి, వారి మెకనైజ్డ్ బోట్లతో మన వారి బోట్లను ధ్వంసం చేసి మత్స్య సంపదని దోచుకెళ్లి పోతున్నారు. దీంతో మన మత్స్యకారులు జీవన భృతికి తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ఎంతోకాలంగా జరుగుతున్న ఈ దారుణాలపై పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకున్న పాపానపోవడం లేదు. పోలీసులు చేయాల్సిన పని చేయకపోయినా, మత్స్యకారులు ప్రాణాలకు తెగించి ఆ బోట్లను జాలర్లతో సహ నిర్బంధిస్తే వాటిని ఎవరికీ చెప్పకుండా వదిలేయడం దుర్మార్గం. మన మత్స్యకారుల కడుపు కొట్టడమే. ఈ బోట్లను అక్రమంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన నాయకులెవరో ఇస్కపల్లెపాలెం గ్రామానికి చెందిన కాపు తోటయ్య స్పష్టంగా చెప్పాడు. మంత్రి నారా లోకేష్ నెల్లూరు పర్యటనకు వచ్చినప్పుడు బోట్లు తరలిస్తున్నామని కావలి సీఐ ఫోన్ చేసి చెప్పాడని, దీంతోపాటు ఎంపీ బీదా మస్తాన్ రావు నాతో రెండు నెలలుగా మాట్లాడుతున్నాడని ఆ బోట్లను తప్పిస్తే ఒక్కో బోటుకు రూ.10 లక్షల చొప్పున రూ. 40 లక్షలు చెల్లిస్తామని చెప్పాడని వెల్లడించాడు. (ఇందుకు సంబంధించి తోటయ్య మాట్లాడిన వీడియోను ప్రదర్శించారు). రెండు రోజులు అరిచి గోల చేసి ఆ తర్వాత మత్స్యకారులే గమ్మునుంటారులే అని టీడీపీ నాయకులు భావించారు. అందుకే కుట్ర పన్ని అర్ధరాత్రి బోట్లను అక్రమంగా తరలించారు.

◆ అక్రమంగా బోట్లు తరలించే కుట్రలో ప్రధాన సూత్రధారే బీదా మస్తాన్‌రావు. అయినా తనకే సంబంధం లేదన్నట్టు ప్రధాని, కేంద్ర హోంమంత్రి, కేంద్ర మత్స్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి పేర్లు మధ్యలోకి తీసుకొచ్చి కళ్లబొల్లి కబుర్లతో బిల్డప్ ఇస్తున్నాడు. తోటయ్య కాల్ డేటా చెక్ చేస్తే బీదా మస్తాన్‌రావు భండారం మొత్తం బయటపడి పోతుంది. వారిని ప్రలోభపెట్టి లోబర్చుకుని వారిని కుట్రకు ఉపయోగించుకోవడమే కాకుండా తీరా భండారం బయటపడ్డాక కాపు పెద్దను ఇరికించాలని చూస్తున్నాడు. దొంగిలించిన బోట్లను తెప్పించి వాటిని యథాతథ స్థానంలో ఉంచే ప్రయత్నం చేయకుండా తమిళనాడు ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గి మంత్రి కొల్లు రవీంద్ర కలెక్టరేట్‌లోనే ఈ కుట్రకు పథక రచన చేశాడు. చివరికి కావలి సీఐ, డీఎస్పీలపై మన మత్స్యకారులు అనుమానించినట్టే జరిగింది. లోకేష్ పర్యటన సందర్భంగా వాటిని టెస్ట్ చేసి పనిచేస్తున్నాయని నిర్ధయించుకున్న తర్వాత దొంగతనానికి వ్యూహ రచన జరిగింది. ఈ బోట్ల గురించి ఎవరైనా మత్స్యకారులు టీడీపీ నాయకులకు వ్యతిరేకంగా ప్రశ్నిస్తే సీఐ, ఎస్సైలు బెదిరించేవాడు. మత్స్యకార గ్రామాల్లోకి పోలీసులు వెళ్లి దీనిపై ఎవరైనా మాట్లాడితే దొంగ కేసులు పెట్టి అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారు.ఇంతకన్నా మోసం ఉంటుందా? కాపాడాల్సిన ప్రభుత్వమే వేధించడం భావ్యమా?

**మత్స్యకారుల కలను నెరవేర్చిన వైయస్ జగన్**

మత్స్యకారుల సంక్షేమం కోసం వైయస్ జగన్ గారు వారి ఎన్నో దశాబ్దాల కలను నెరవేరుస్తూ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేస్తే దాని పనులు పూర్తి చేయకుండానే శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా అందులో 30 ఎకరాలు సాగర్ డిఫెన్స్‌కి కేటాయించారు. డిఫెన్స్ సిబ్బంది అక్కడప్రయోగాలు చేస్తే చేపలు చనిపోతాయని, తమను ఆ ప్రాంతంలోకి వారు అనుమతించరని మత్స్యకారులు మొత్తుకుంటున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు. సాగర్ డిఫెన్స్ కంట్రోల్‌కి మత్స్యకారులను పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఫిషింగ్ హార్బర్ ప్రైవేటీకరణకు నిరసనగా వైయస్సార్సీపీ ఛలో జువ్వలదిన్నె కార్యక్రమం నిర్వహిస్తే మమ్మల్ని అడ్డుకోవాలని చూశారు. నెల్లూరు జిల్లాలో మత్స్యకార గ్రామాల్లోకి పోలీసులను పంపించి బెదిరింపులకు దిగుతున్నారు. పోలీస్ మార్క్ రాజకీయం చేయడం మానుకోవాలి. మత్స్యకారుల బలం తెలియకపోతే తెలుసుకోవాలి. వైయస్ జగన్ గారు సీఎం కాకపోయుంటే ఈ ప్రాంతానికి ఇప్పటికీ జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వచ్చేది కాదని మత్స్యకారులే చెబుతున్నారు. అలాంటిది ఆయన వేసిన శిలాఫలకం పగలగొట్టినంత మాత్రాన వైయస్ జగన్ గారు చేసిన మంచిపనిని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. కూటమి ప్రభుత్వం వేసిన శిలాఫలకంలో ఎక్కడా స్థానిక జెడ్పీటీసీ, సర్పంచ్ పేరు కూడా లేదు. మత్స్యకారులంటే అంత చులకనా మీకు?

**ఆ బోట్లను తీసుకొచ్చి యథాతథ స్థానంలో పెట్టాల్సిందే**

ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ గారి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అనేది మన మత్స్యకారుల హక్కు. మత్స్యకారులకు వైయస్సార్సీపీ అండగా నిలబడి పోరాడుతుంది. వారికి నూటికి నూరు శాతం హక్కు కల్పించేలా పోరాడదామని ఆయన స్పష్టంగా చెప్పారు. మత్స్యకారుల కోసం ఎందాకైనా పోరాడదామని, ఈ పోరాటంలో ఆయన కూడా పాల్గొంటారని చెప్పారు. మత్స్యకారుల నిర్బంధంలో ఉండగా దొంగిలించిన బోట్లను తక్షణం తీసుకొచ్చి యథతథ స్థానంలో పెట్టాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుది, మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర, జిల్లా ఎస్పీ, డీఎస్పీ, సీఐలదే. తక్షణం బోట్లను తిరిగి తెప్పించకపోతే ఎట్టిపరిస్థితుల్లో చూస్తూ ఊరుకునేది లేదు. మత్స్యకారుల ధ్యేయమే వైయస్సార్సీపీ



లక్ష్యం. ప్రభుత్వం మారిన తర్వాతైనా ఈ కుట్రపై విచారణ జరిపించి అందుకు కారకులైన వారిని మత్స్యకారుల ముందు నిలబెడతాం.

**రాంరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ**

మత్స్యకారులకు వైయస్ జగన్ గారు ఇచ్చిన వరం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్. మత్స్యకారులు చేపల వేటకు ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేకుండా స్థానికంగానే వేట కొనసాగిస్తూ కుటుంబాలకు అందుబాటులో ఉండాలని ఆకాంక్షించి 70 ఎకరాల్లో హార్బర్ నిర్మాణం చేపట్టారు. అటువంటి మత్స్యకారుల ఆస్తిని ప్రైవేటుపరం చేస్తూ 30 ఎకరాలను సాగర్ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి కట్టబెట్టడం దారుణం. ఈ ప్రైవేటీకరణను వైయస్సార్సీపీ పూర్తిగా వ్యతిరేకిస్తుంది. రాబోయే రోజుల్లో వైయస్ జగన్ గారు సీఎం అయ్యాక ప్రైవేటీకరణను రద్దు చేస్తాం. మన మత్స్యసందపను దోచుకుంటున్న వారిని, వారికి అండగా నిలుస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదు. ఈ సమస్యపై త్వరలోనే మత్స్యకారులతో సమావేశం ఏర్పాటు చేస్తాం.

**మేరుగ మురళీధర్, గూడూరు నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త మాట్లాడుతూ**

అండగా ఉండాల్సిన అధికారులే కుట్రలకు పాల్పడటం హేయం. ఇలాంటి దారుణాలు కూటమి ప్రభుత్వంలోనే చూస్తున్నాం. మత్స్యకారులను ఇబ్బందిపెట్టే ఏ చర్యను వైయస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. మత్స్యకారుల సంక్షేమమే వైయస్సార్సీపీ లక్ష్యం. భవిష్యత్తులో దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం.

## ప్రత్యేకాధికారులకు పంచాయతీ పగ్గాలు !స్థానిక ఎన్నికలకు కసరత్తు

**కోట, మార్చి22 ప్రభాతవార్త :** పంచాయతీ ఎన్నికలకు కసరత్తు ప్రారంభమైంది.ఓటర్ల జాబితాల పరిశీలన చురుగ్గా సాగుతోంది. పల్లెలకు ప్రత్యేక అధికారులు నియమితులు కానున్నారు. ఏప్రిల్ 2 తో పాలక వర్గాల పదవీ కాలం ముగియనుంది.ఆలోగా ప్రత్యేక అధికారులను నియమించాలని పంచాయతీరాజ,గ్రామీణా భివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జీవో జారీ చేశారు.నియామక బాధ్యతలను కలెక్టర్‌కు అప్పగించారు. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయాలని ఇప్పటికే సూచించినా ప్రక్రియ పూర్తి కానందున గడువును పొడిగించారు. నెల్లూరు జిల్లాలో 700 పంచాయతీలు ఉన్నాయి.వీటికి ప్రత్యేక అధికారులుగా తహసీల్దార్లు, ఎంపీడీఓలు,ఉపఎంపీడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ జేఈలు, మండల స్థాయి అధికారులను నియమించనున్నారు.ఐదారు పంచాయతీలకు ఒకరు చొప్పున నియమిం చానున్నారు. ఎన్నికల పూర్తయి కొత్త పాలవ వర్గాల కొలువుదీరే వరకు వీరంతా విధుల్లో కొనసాగుతారు. అన్ని పంచాయతీల్లో ఏప్రిల్ 3 నుంచి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభంకానుంది.

## జనసేన సభ్యత్వ నమోదు



**తోటపల్లి గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటి వరకు 5 వేల మందికి పైగా సభ్యత్వం నమోదు చేసుకున్నట్లు జనసేన పార్టీ సమన్వయవేత్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. ఆదివారం మండలంలోని కోడూరు బీచ్ వద్ద నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జనసేన ఉద్యమి సభ్యత్వం ద్వారా సభ్యులకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాల్లో ప్రాధాన్యతతో పాటు, కమిటీల్లో బాధ్యతలు అప్పగించే విషయంలో కూడా సభ్యులకు సముచిత స్థానం కల్పిస్తామని వివరించారు. అదేవిధంగా సభ్యత్వం పొందిన వారికి ప్రమాద బీమా కింద రూ.5 లక్షల వరకు కుటుంబానికి భరోసా కల్పించే సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని, ఈ నెల 26 వరకు నమోదు కొనసాగుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కోడూరు బీచ్ రోడ్ నిర్మాణం వేగంగా జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.వెంకటాచలం జనసేన పార్టీ అధ్యక్షుడు సందూరి శ్రీహరి, తోటపల్లి గూడూరు కార్యదర్శి పల్లం రాజేష్,నన్ను మహేష్‌తో పాటు జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దళారుల సిండికేట్ దెబ్బకు నష్టాల్లో రైతన్నలు మద్దతు ధర ఉన్నా ప్రయోజనం లేదు?



**తోటపల్లి గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త:** మండలంలో రైతులు దళారుల సిండికేట్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినప్పటికీ, ఆ ధరకు ధాన్యం అమ్ముకోవడం రైతులకు సాధ్యం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వాలంటే ప్రధానంగా లేబర్ కొరత పెద్ద సమస్యగా మారింది. అద నంగా నెమ్ము శాతం తగ్గించడం, గోతాలు మరియు ఇతర ఖర్చులు పెరగడం వల్ల రైతులకు మరింత భారమవుతోంది. ఈ పరిస్థితుల్లో రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరలకు దళారులకే అమ్మక తప్పడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం దళారులు సిండికేట్‌గా ఏర్పడి సుమారుగా పుట్టి ధాన్యం ధర రూ.17,500 ధరను నిర్ణయిస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో పోటీ లేకపోవడంతో రైతులు నిర్బంధ పరిస్థితుల్లో అమ్మకాలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే పంటల పెట్టుబడులు, వర్షాభావం వంటి కారణాలతో నష్టాల్లో ఉన్న రైతులు, ఈ దళారి వ్యవస్థ వల్ల మరింత కుంగిపోతున్నారు. తమ కష్టాలను ప్రభుత్వం గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ అంశంపై జోక్యం చేసుకుని దళారుల సిండికేట్‌ను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ప్రత్యక్ష కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించి, రైతులకు దళారుల దగ్గర సరైన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానిక రైతులు అభిప్రాయపడుతున్నారు.

## వంట గ్యాస్ సిలిండర్లపై ఆందోళన వద్దు

**- తహశీల్దార్ జయజయరావు**



**కోట, మార్చి 22 ప్రభాతవార్త :** ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో వంట గ్యాస్ సిలిండర్లు దొరకడం లేదని వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోట తహశీల్దార్ కె.జయజయరావు చెప్పారు. ఆదివారం కోట మండలం విద్యానగర్‌లోని హెచ్‌పి గ్యాస్ గోడౌన్‌ను ఆయన తనిఖీ చేశారు. బుకింగ్ రిజిస్టర్‌ను పరిశీలించారు. గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు క్రమపద్ధతిలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నారని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల స్టాక్ పూర్తిస్థాయిలో ఉందని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టారా..?

**- టిడ్కో ఇళ్లను పేదలకు కేటాయించకపోతే ఉద్యమం- సీపీఐ నేత వై.ఆదినారాయణ**



**నెల్లూరు అగ్రికల్చర్, మార్చి 22, ప్రభాతవార్త :** స్థలాలు లేని వారికి, ఇండ్ల స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపడతామంటూ హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఆహామీని తుంగలో తొక్కిందని, సీపీఐ రూరల్ మండల సహాయ కార్యదర్శి వై.ఆదినారాయణ ఆరోపించారు. పక్కా ఇళ్ల నిర్మాణం, టిడ్కో ఇళ్ల కేటాయింపును వెంటనే చేపట్టాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మార్చి 24న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త మహా ధర్నా కార్యక్రమం గోడ పత్రికను ఆదివారం కొండ్లపూడి గ్రామంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతిపేదవాడికి పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పక్కా ఇళ్ల మంజూరు, టిడ్కో ఇళ్ల కేటాయింపు విషయంలో అధికారం చేపట్టే ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో ఇళ్లను పేదలకు కేటాయించకుండా జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో ఇల్లు మంజూరు కాని 83,865 మందికి రూ.174 కోట్లు దరఖాస్తు సొమ్ము తిరిగి చెల్లించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయం ఆలస్యంగానైనా స్వాగతించదగిందేనని తెలిపారు. టిడ్కో ఇల్లు మంజూరై సంవత్సరాలుగా ఎదురు చూస్తూ తమ కష్టార్జితాన్ని ప్రభుత్వానికి చెల్లించి నిరీక్షిస్తున్న లబ్దిదారుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇళ్లను కేటాయించని పక్షంలో లబ్దిదారులు ప్రభుత్వానికి చెల్లించిన సొమ్ము ను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. పేదల హక్కులను హరించే ఏ నిర్ణయానైనా సీపీఐ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించి పోరాడుతుందన్నారు. ఈనెల 24న నెల్లూరులోని నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు ఇల్లులేని ప్రతి పేదవాడు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నేతలు పెంచలయ్య, మాలిక్, ఇస్సాక్, సాల్మన్ రాజు, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఆదరించడం అందరి బాధ్యత




**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త -వైద్యం :** వికలాంగులు, అనాథలు, నిరాశ్రయులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ దంత వైద్య నిపు ణులు డాక్టర్ బి.డోలా సుస్మిత పేర్కొన్నారు. ఆది వారం బుజబుజ నెల్లూరులోని జిల్లా పీఎంపీ కార్యాల యంలో జరిగిన నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన రోజు మనం ఎంత ఘనంగా జరుపుకున్నా మనకు మాత్రమే ఆనందం కలుగుతుందని, అలా కాకుండా వికలాంగులతో జరుపుకుంటే మనకెంతో సంతృప్తిగా ఉంటుందని అన్నారు. ఇలాంటి సందర్భాలను ఏ ఆసరా లేని వారి సేవ కోసం ఉపయోగించడం మంచిదన్నారు. సమాజంలో ప్రస్తుతం ఆదరించే తత్వం తగ్గిపోయిందని, స్వలాభం కోసం ఆదాయం పెంచుకునే మార్గాల కోసం అన్వేషిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ 58వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన పుట్టిన రోజు ఇలాంటి కార్యక్రమాలు బాధితులతో ఏర్పాటు చేసుకోవడం ఆయన సేవాభావానికి నిదర్శనం అన్నారు. సాటి మనిషికి సాయం అందించడం సంతోషదాయకమన్నారు అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ తన పుట్టిన రోజున సమాజంలో ఏ ఆసరా లేని వారికి సాయం చేయడం వారి పట్ల జాలి, దయ కలిగి ఉండాన్ని తాను అలవర్చుకున్నానని చెప్పారు. నేడు తన పుట్టిన రోజు సందర్భంగా కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో నక్షత్ర వికలాంగుల సేవా సమితి వారికి కావాల్సిన నిత్యవసర వస్తువులు అందించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇలా బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతం అంధులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ షేక్ రసూల్, విశ్రాంత ఏఎస్పై మహబూబ్ భాషా, జిల్లా పీహెచ్‌పీ నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, శంకరరావు, రాఘవయ్య, మహాభారత సత్యం తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం



**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త వైద్యం :** ఆదివారం విద్యుత్ భవన్ నందు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఏపీఎస్‌పీడీసీఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు నేడు సోమవారం డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారుల నుండి నేరుగా సమస్యలను స్వీకరించి, వాటిని సత్వరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సోమవారం ఉదయం 8.30గంటల నుండి 9.30గంటల వరకు వినియోగదారులు 0861-2320427 నెంబర్‌కు ఫోన్ చేసి తమ విద్యుత్ సంబంధిత సమస్యలు, సూచనలు నేరుగా తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అమెరికా ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ పైన యుద్ధాన్ని ఆపాలి




**బిట్రగుంట, మార్చి 22, ప్రభాతవార్త :** అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు ఇరాన్ పైన చేస్తున్న భీకర యుద్ధం దాడులను తక్షణమే ఆపాలని కోరుతూ ఆదివారం సిపిఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. సిపిఎం కార్యాలయం నుండి బోగోలు అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధం వల్ల పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు పి. శ్రీరాములు, వ్యవసాయకార్మిక సంఘము నాయకులు తుమ్మల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మారకపోతే మీ బతుకులు ఇంతే



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీలుగా, కేడీలుగా అనుమానితులుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని కోవూరు ఎస్సై ముత్యాలరావు అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారితేనే మీ బతుకులు బాగుపడతాయని, లేనిపక్షంలో మీ బతుకు ఇంతేనని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

## పీఆర్ కాలనీలో కార్డెన్ సెర్చ్

**- సీజన్ చేసిన3 ఆటోలు,17 మోటార్ సైకిళ్లు**





**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ఇతర మండలాల సీఐలు, పోలీసుల ఆధ్వర్యంలో తీవ్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎటువంటి పత్రాలు లేని 17 మోటార్ సైకిళ్లు, 3 ఆటోలను పోలీసులు గుర్తించారు. వీటిని సీజ్ చేసి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈ విధంగా ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు ఉండడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి వాటి పట్ల ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా వాహనాలు కొనుగోలు చేసే సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకుని ఆ వాహనానికి సరైన రికార్డులు ఉన్నాయా లేదా అని ఒకటికి రెండు సార్లు పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. ఈ విధంగా వాహనాలు కొనుగోలు చేస్తే వాటిని చట్టభద్రత ఉంటుందన్నారు. లేనిపక్షంలో అటువంటి వాహనాలు సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరిగితే అందుకు బాధ్యత ఎవరు వహిస్తారన్నారు. ఈ కారణంగా బండి నడిపే వారితో పాటు ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు పడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా బుద్ధిగా సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలన్నారు. సర్కిల్ పరిధిలోని ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే వెంటనే సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రమాదాల నివారణకు పూర్తిగా సహకరించాలని తెలిపారు.గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలను పరిశీలిస్తే ద్విచక్ర వాహన చోదకులు ఎక్కువ శాతం మంది హెల్మెట్ లేకనే ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెబుతున్నాయన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిలో ప్రయాణించే ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు హెల్మెట్ ధరించి ప్రమాదాలు జరగకుండా వారించుకోవాలని సూచించారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. దీని వలన అనేక ప్రమాదాలు కూడా చోటు చేసుకునే అవకాశం ఉందన్నారు.క్కడైనా ా మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సర్కిల్ పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగరాదన్నారు. ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో వివిధ మండలాల సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ మండలపాన్ని సద్వినియోగం చేసుకోరా



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో 25 సంవత్సరాల క్రితం అప్పట్లో ప్రభుత్వ నిధులతో ఈ ప్రాంతంలో కళా మండపాన్ని ఏర్పాటు చేశారు. కొద్ది రోజులు మాత్రం దీనిని ప్రజలు ఉపయోగించుకున్నా అనంతరం దీని వైపే ఎవరూ చూస్తున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం ఇది అసాంఘిక కార్యక్రమాలకు మందు బాబులకు నిలయం గామారింది. అప్పట్లో ప్రభుత్వం ఏ ఉద్దేశంతో దీనిని నిర్మించారో ఆ ఉద్దేశం నెరవేరలేని పరిస్థితి ఏర్పడింది. ఈ రంగస్థల మండపాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటుచ చేసి దీనిని ప్రజలకు చిన్న చిన్న కార్యక్రమాలకు వివాహాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేస్తే వరికి ఖర్చు తగ్గడమే కాకుండా ఇటు పంచాయతీలకు కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా సంబంధిత మండల స్థాయి అధికారులు దృష్టి సారించి ఈ ప్రాంతంలో ఉన్న దీనిపై దృష్టి పెట్టి దీని రూపురేఖలు మార్చేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## గ్రీవెన్స్ డేకు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరైతే ఆయా శాఖలకు సంబంధించి ఏమైనా అర్జీలు వస్తే వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు హాజరు కావాలన్నారు.

## వైభవంగా అన్నదానం



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని వమ ఒడితోట వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ దేవస్థానంలో ఆదివారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఈ పర్వదినం సందర్భంగా పెద్దఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గుర్రపు డెక్కతో పశువులకు తాగునీటి ఇబ్బందులు



**విడవలూరు, మార్చి 22, ప్రభాతవార్త :** మండలంలోని పార్లపల్లి పంచాయతీ పరిధిలోని రాళ్లమిట్ట ప్రాంతంలో ఉన్న గుంట ప్రస్తుతం పాడి పశువులకు తాగునీటి సమస్యగా మారింది. గుంటలో గుర్రపు డెక్క విస్తరించి ఉండడంతో నీరు కలుషితమవడంతో పాటు వేగంగా ఆవిరైపోతున్న పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో గ్రామంలో పశువులకు త్రాగు నీరు అందించడంలో తీవ్ర ఇబ్బందులు తలె త్తుతున్నాయి. ముఖ్యంగా రైతులు పెంచే ఆవులు, ఎద్దులు, ఇతర పాడి పశువులు ఈ గుంటపైనే ఆధార పడుతున్నాయి. అయితే గుంటలో గుర్రపు డెక్క పెరిగిపోవడం వల్ల పశువులు నీరు తాగడానికి ముందుకు రావడంలేదు.దీంతో మూగజీవాలు దాహంతో అలమటిస్తున్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుంటను శుభ్రం చేయకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థం కూడా తగ్గిపో తుందని వారు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంటలోని గుర్రపు డెక్కను తొలగించి, పశువులకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, రైతులు కోరుతు న్నారు.

## వావిళ్లలో సీసీ రోడ్డుకు శ్రీకారం

**- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాక**




**విడవలూరు, మార్చి 22, ప్రభాతవార్త :** మండలంలోని వావిళ్ల గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డును నేడు ప్రారంభించేందుకు స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విచ్చేయనున్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ సీసీ రోడ్ నిర్మాణం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాకు దోహదపడనుంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు ఏటూరు శ్రీహరి రెడ్డి పిలుపునిచ్చారు.

## కార్యకర్తల బలోపేతానికి శిక్షణే ప్రధాన ఆయుధం: కాసా శ్రీనివాసులు




**విడవలూరు, మార్చి 22, ప్రభాతవార్త :** భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విడవలూరు మండల శిక్షణ తరగతులు ఘనంగా నిర్వహి ంచారు. స్థానిక శ్రీ సాయి బాబా కళ్యాణ మండ పంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజర య్యారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్య క్షులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ కార్యపద్ధతులు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, సంస్థాగత బలోపేతంపై సమగ్రంగా వివరించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావం ఉంటేనే సంస్థ మరింత బలపడుతుందని ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దాసరి ప్రసాద్,మండల అధ్యక్షులు కనుపర్తి నాగేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** రాష్ట్ర తెలుగు, సంస్కృతి అకాడమి ఛైర్మెన్ ఆర్ది విల్సన్(శరత్‌చంద్ర) కుమారుడు,కోడలు రాయపాటి డేవిడ్ సాహిత్య, సోనియా శుక్లా రిసెప్షన్ స్థానిక ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఎస్కె.బాష ఆధ్వర్యంలో ప్రతినిధులు, సామాజిక సేవకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాయపాటి దిలీప్‌కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్‌రావు, ఆపద్బాంధవ సేవాట్రస్టు దామ మదుసూదన్‌రావు, డివిజన్ పిఎంపి అసోసియేషన్ అధ్యక్షులురమణయ్య, టైమ్‌టు హెల్ప్ ట్రస్టు నందిపాటి రమేష్, జాగోసేవా సంస్థ షేక్ జమీర్, బిఆర్ చారిటబుల్ ట్రస్ట్ షేక్ రఫి అహమ్మద్, పారలీగల్ వాలెంటరీ ఆర్గనైజేషన్ ఐసాయిప్రసాద్ విజయభారత్ ట్రస్టు కిరణ్‌కుమారఖ్, లోక్‌సత్తా మాలకొండరెడ్డి, సామాజిక సేవకులు, ఘంటసాల రామచంద్రయ్య, నాగరాజు, దేవరకొండ విజయ, జలదంకి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ క్లాస్ మెజెస్ట్రేట్ చెనికల రమేష్‌కి అభినందనలు



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** మార్కాపురం జిల్లా, గిద్దలూరు కోర్టు సెకండ్‌క్లాస్ నూతన జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన చెనికల రమేష్‌యాదవ్‌ని ఆదివారం ఆయన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిపి పూలబొకేలు అందజేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి ప్రాంత వాసిగా ఆయన న్యాయవాదిగా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నగళ్ళ శ్రీనివాస్ కిరణ్, మిత్రబృందం పాల్గొన్నారు.

## ప్రభావతి వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదానం



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణం నివాసులు కొండూరు వెంకట శ్రీనివాసరావు సతీమణి కీ.శే.కొండూరు ప్రభావతి నాల్గవ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక పెంకుల ఫ్యాక్టరీ,చెరువుకట్ట గిరిజన కాలనీ, జంగాల కాలనీల్లో పేదలకు అన్నదానం నిర్వహించారు.మాజీ కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ నేటి దాత కొండూరు వెంకట శ్రీనివాసరావు గత నాలుగేళ్లుఘా సతీమణి ప్రభావతి జ్ఞాపకార్థంగా పేదలకు సంయుక్త సేవాసంస్థచే సేవలందిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ సందర్బంబగా సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు ఆకలి తీర్చిన దాతగాకొ నియాడారు. అనంతరం శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థచే అనునిత్యం సేవలందిస్తున్న ఆటో డ్రైవర్‌సురేంద్రకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు అజిత్‌బాబు, దాత కుమారులు దినేష్‌సాయి, దీరజ్ కుమార్ కుటుంబసభ్యులు చక్రదరరావు, భవాని సుబద్రదేవి, లక్ష్మి, ప్రసన్న, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దళారులు రైతులను మోసం చేస్తే చర్యలు



**మనుబోలు మార్చి 22 ప్రభాతవార్త :** దళారులు రైతులను మోసం చేస్తే చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ బాల లీలారాణి అన్నారు. మనుబోలు మండలంలోని వెంకన్నపాళెం ,బద్దెవోలు,కట్టువపల్లి ,పిడూరుపాళెం తదితర గ్రామాల్లో పర్యటించారు. రైతులతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతు మండలంలో మండలంలో 40 శాతం బిపిటిలు 60 శాతం ఆర్ఎన్ఆర్‌కే ఎన్ఎమ్ పంటలు వేశారన్నారు. కెఎన్ఎం ఆర్ ఎన్ఆర్ రకం ధాన్యం 21 వేల 500 కు కొనుగులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 20 వేల 389 రూపాయలకే కొనుగోలు చేస్తుందన్నారు. కాబట్టి రైతులు బయట ధాన్యాన్ని అమ్ముకుంటున్నారన్నారు. త్వరలో బిపిటిలు వస్తాయని వాటికి గిట్టుబాటు కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ పొన్నూరు రామకృష్ణయ్య, ఏఎంసి ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, కాగితాలపురం సాగునీటి సంఘం అద్యక్షులు వెడిచెర్ల వెంకటరమణారెడ్డి, కట్టుపల్లి సాగునీటి సంఘం అద్యక్షులు ఎంద్రపల్లి మహేంద్ర, అసిస్టెంట్ సప్తె ఆఫీసర్ చల్లా లక్ష్మీనారాయణరెడ్డి రైతులు పాల్గోన్నారు.

## శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలకు ఎంపి వేమిరెడ్డికి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ఆహ్వానం



**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని కోనేటి మిట్టను కొలువైవున్న శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు 26 నుండి ప్రారంభం కానున్న నేపద్యంలో బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని ఆహ్వానించారు. కోదండరామస్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త దొడ్ల మురళీకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి వారికి ఆహ్వాన పత్రిక ఇచ్చి బ్రహోత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## కనిగిరి రిజర్వాయర్ వద్ద హ్యాపీ సండే




**బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలోని కనిగిరి రిజర్వాయర్ వద్ది హ్యాపీ సండే కార్యక్రమాన్ని కోలహలంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి పాల్గోన్నారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాను సారం,కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనలతో ప్రతి నెల రెండో ఆదివారం నాలుగోవ ఆదివారం రోజున హ్యాపి సండే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా విధి నిర్వహణలో నిరంతరం శ్రమిస్తున్న బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ శానిటేషన్ సిబ్బందికి శానిటరీ కిట్లు అందజే యడం జరిగిందని ఆమె తెలిపారు. శానిటేషన్ సిబ్బంది తమ విధి నిర్వహణలో ప్రతి రోజు విధులు నిర్వహిస్తుండడం వలన బుచ్చిరెడ్డిపాళెం పట్టణం పరిశుభ్రంగా ఉందని, బుచ్చిరెడ్డిపాళెం పట్టణాన్ని ఇంత సుందరంగా తీర్దిదిద్దుతున్న శానిటేషన్ సిబ్బందికి అవసరమైనటువంటి కిట్లను అందజేయగా వారు చాలా సంతోషించారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు తడిచెత్త పొడి చెత్తను వేరు వేరు డస్ట్‌బిన్‌లో వేసి పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ,డ్రైనేజి కాలువలో చెత్తని వేయరాదని తెలియజేశారు. కౌన్సిలర్ కత్తి శ్రీదేవి,మెప్మా సిఓనర్మద,మహేంద్ర,మున్సిఫల్ ఆపీసర్ ఆర్ఐ ప్రకాష్,అసిస్టెంట్ ఇంజనీరుపూజిత, వెంకటేష్, మున్సిఫల్ ఆపీస్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ టిపార్ట్‌మ్మెంట్ సిబ్బంది పాల్గోన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

### సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ ప్రభాకర్




**గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త** అర్హులైన పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో 24న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని గోడ పత్రికలును ఆవిష్కరించారు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలన్నారు. టిడ్కో ఇల్లు లబ్ధిదారులకు స్వాధీనం చేయాలన్నారు. అదే విధంగా బాడుగ ఇళ్లలో ఉండే పేదవారికి ఇంటి అద్దె ప్రభుత్వమే చెల్లించాలన్నారు. భూమి లేని పేదలకు సాగు భూమిని పంపిణీ చేయాలన్నారు. జి.వో నెంబర్ 23ని సడలించాలన్నారు. రాష్ట్రంలో నానాటికి భూ మాఫియా పెరిగిపోతుందన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్‌లను ఇవ్వాలన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లోని దళిత వాడల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 24 న గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని నియోజకవర్గంలోని ప్రజలు పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. పేదల పక్షాన సీపీఐ నిరంతరం పోరాడుతుందన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయక కార్యదర్శి జమాలుల్లా, సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్, బి.కె.ఎం.యు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసమూర్తి, వెంకటేష్, భార్గవ్, పాల్గొన్నారు.

## ఆర్చరీ క్రీడాకారులకు ఘన సన్మానం

**గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ కార్యాలయం నందు ఈ నెల 11వ తేది నుండి 15వ తేది వర కు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, క్రిష్ణ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూజివీడు లోని శ్రీ పార్ధసారధి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో గూ దూరు ఎస్ ఎస్ స్పోర్ట్స్ అకాడమీ ఆర్చరీ క్రీడాకా రులు అండర్ 10, అండర్ 13, అండర్ 15, ఇండియన్, రికర్వ్, కాంపౌండ్ క్రీడా విభాగంలో పతకాలు సాధించిన సందర్భంగా విజేతలకు శాలువాలతో సత్కరించి అభినందన సత్కారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు మయూరి శ్యామ్ యాదవ్, అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ చదువులు ఒకటే కాదు క్రీడలు కూడా ఉద్యోగంలో వచ్చే జీతం కన్నా మంచి జీతాన్ని, జీవితాన్ని సంపాదించి పెడతా యని అందువల్ల పిల్లలందరూ క్రీడలు, చదువులలో తగు శ్రద్ధ వహించాలని అన్నారు. ఆర్చరీ ద్వారా క్రీడా కారులను ప్రోత్సహిస్తున్న ఎస్ఎస్ అకాడమీని ఆర్థికంగా ప్రోత్సహించడానికి ప్రగతి సేవా సంస్థ తనవంతు బాధ్యతగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తుందని మిగిలిన దాతలు, క్రీడాభిలాషులు కూడా ఎస్ఎస్ స్పోర్ట్స్ అకాడమీకి ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించాలని అన్నారు. అకాడమీ నిర్వహకులు శివశంకర్, మాస్టర్ ప్రగతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీకి ప్రతిష్ఠాత్మక సిఐఐ గోల్డ్ అవార్డు

### - పరిశ్రమ భద్రతా నాయకత్వంలో మరో మైలురాయి




**ముత్తుకూరు, 22 మార్చి, ప్రభాతవార్త** భారతదేశంలోని అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పరిశ్రమ భద్రతా రంగంలో తన విశిష్ట నాయకత్వానికి గాను, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ అందజేసే ప్రతిష్టాత్మక ఇండస్ట్రియల్ సేఫ్టీ లీడర్ షిప్ అవార్డు - 2025 (గోల్డ్)ను పవర్ ఎనర్జీ విభాగంలో అందుకున్నట్లు ప్రకటించింది. ఈ అవార్డు విశాఖపట్నంలో నిర్వహించిన సిఐఐ ఆంధ్రప్రదేశ్ వార్షిక సమావేశం, ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సెలెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీకి అందజేయబడింది. సంస్థ తరఫున మెయింటెనెన్స్ విభాగాధిపతి ప్రవీణ్ కుమార్ సుంకర, హెచ్ ఎస్ ఈ విభాగానికి చెందిన ఎజిఎం పి. లక్ష్మీపతి రాజు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర మాట్లాడుతూ మా కార్యకలాపాల్లో అత్యున్నత భద్రతా ప్రమాణాలను పాటించడంలో మా కట్టుబాటును ప్రతిబింబించే ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీలో భద్రత ప్రతి చర్యలో ప్రధానంగాఉంటుంది. ఈ గుర్తింపు మాకు మరింత సురక్షితమైన, ఆరోగ్య కరమైన పనివాతావరణాన్ని సృష్టించడానికి మాకృషిని కొనసాగించేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. సిఐఐ ఇండస్ట్రియల్ సేఫ్టీ ఎక్సెలెన్స్ అవార్డ్స్ సంస్థలు పరిశ్రమ భద్రత, ఆరోగ్య నిర్వహణలో చూపిన విశిష్ట కట్టుబాటును గుర్తించడానికి ప్రదానం చేస్తాయి. ఈ అవార్డు సాధించడం ద్వారా, పవర్ ఎనర్జీ రంగంలో భద్రతా నాయకత్వంపై ఎస్.ఈ.ఐ.ఎల్ ఎనర్జీ యొక్క దృఢమైన దృష్టిని మరోసారి ప్రతిపాదించింది.

## 40 ఏళ్లుగా ఒకే జెండా.. పార్టీకి అంకితభావం



**తోటపల్లి గూడూరు, మార్చి 22, ప్రభాతవార్త:** మండలం ఈదూరు గ్రామానికి చెందిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రావి రవి నాయుడు గత 40 ఏళ్లుగా ఒకే జెండాను ఎత్తుకుని పార్టీ పట్ల తన అంకిత భావాన్ని చాటుకుంటున్నారు. పార్టీ స్థాపన కాలం నుండి ఇప్పటివరకు ఎలాంటి ఒడిదుడుకులు వచ్చినా వెనుక డుగు వేయకుండా పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామంలో పార్టీకి మంచి పేరు తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా స్థానిక నేత బాబు నాయుడుతో కలిసి పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో ముందుండి స్పందిస్తూ, అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామంలో ఆదర్శ నాయ కుడిగా గుర్తింపు పొందారు. పార్టీ పట్ల విశ్వాసం, నాయకత్వంపై నమ్మకం కలిగిన రావి రవి నాయుడు వంటి నాయకులు ఉండడం తెలుగుదేశం పార్టీకి బలంగా మారిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## నేటి నుంచి ధ్వజ స్ధంభ ప్రతిష్టా మహోకుంభాభి షేక మహోత్సవాలు



**కోట, మార్చి22 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని శ్రీ విద్యా గణపతి ఆలయంలో నేటి నుంచి మూడు రోజుల పాటు జీవ ధ్వజస్దంభప్రతిష్టా మహోకుంభాభి షేకమహోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఆ మేరకు ఆలయ కమిటి నిర్వాహకులు నెల్లూరుపల్లి కోత్త పాళెం జలసంఘం అధ్యక్షులు, నెల్లూరు మోహన్‌రెడ్డి, దూవ్వూరు రఘూరామిరెడ్డిల పర్యేవేక్షణలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.విఘ్నేశ్వర పూజ, శైవశుద్ది మహాపుణ్యామవాచనం, పంచగవ్య ప్రాశన రక్షావిధి దీక్షా స్వీకరణ యాగశాల ప్రవేశం,శాలబలి అంఖడ స్దాపన ధ్వజ స్దంభనమునకు స్నపన పూజహారతిలు జరుగుతాయి. వివిధ పుష్పాలంకరణతో భాణ సంచా వేడుకలతో భాజభజంత్రీలతో స్వామి వారి గ్రామోత్సవం వైభవం జరుగనుంది.24,న హోమం తీర్ద ప్రసాదం శాంతి కుంభావాహన ధాన్యా ధివాస, రుద్ర యాగం, దుర్గాహోమం, విద్యాగణపతి మూల మంత్ర హోమం,జీవద్వజ హోమం, తీర్ద ప్రసాద వినియోగం ఉంటుంది.25న అన్న ప్రసాద వితరణ ఉంటుందని ఆలయ కమిటి నిర్వాహాకులు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

### -వింజమూరులో అడిషనల్ ఎస్పీ పరిశీలన



**వింజమూరు, మార్చి 22, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ 1వ తేదీన వింజమూరు పర్యటనకు వస్తున్న నేపధ్యంలో జిల్లా యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం నెల్లూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య వింజమూరులో పర్యటించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. సీఎం ప్రయాణించే హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం కేటాయించిన స్థలాన్ని ఏఎస్పీ పరిశీలించారు. భద్రతా ప్రమాణాల దృష్ట్యా హెలిప్యాడ్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం సభా వేదిక పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే బహిరంగ సభా వేదిక నిర్మాణ పనులను ఆమె అడిగి తెలుసుకున్నారు. వేదిక పటిష్టత, వీవీఐపీ గ్యాలరీ, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా భారీ కేడ్ల ఏర్పాటుపై సమీక్షించారు. సీఎం పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపు పార్కింగ్ స్థలాలు, రూట్ మ్యాప్‌పై స్థానిక పోలీసు అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసులు, ఎస్‌బీ ఐడీఎస్పీ, కలిగిరి సీఐ పి.వెంకట నారాయణ, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్, కలిగిరి ఎస్సై ఉమా శంకర్, పోలీసు రెవెన్యూ సిబ్బంది పాల్గొని ఏర్పాట్లు పురోగతిని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, మద్దూరి రాజగోపాల్‌రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్‌ను కలిసిన పాటూరు జనసేన నేతలు



**కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను ఆదివారం పాటూరు జనసేన నేతలు నరాలశెట్టి మహేష్, ఆర్. శ్రీకాంత్‌లు కలిశారు. ఈ సందర్భంగా వారు పాటూరులో జనసేన పార్టీకి సంబంధించిన పలు విషయాలను ఆయనతో చర్చించారు.

## వైసిపి నేత ఇంట శుభకార్యానికి రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిదులు శ్యామలారెడ్డి, గడపరెడ్డి హాజరు



**సీతారామపురం మార్చి 22 ప్రభాతవార్త** సీతారామపురం ఎంపిటిసి వైసిపి సీనియర్ నేత పిసి అల్లూరు రాజు మనమడి పుట్టి వెంట్రుకల కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి నేతలు సందడి చేశారు. ఆదివారం సీతారామపురం మండల సమీపాన గల విబైల్ గ్రామంలోని అల్లూరు పోలేరమ్మ దేవలయం వద్ద వైసిపి నేత పిసి అల్లూరు రాజు మనమడు పుట్టేంటి కల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆరే శ్యామలారెడ్డి,గడపరెడ్డి వీర శేఖర్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి,జడ్‌పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి,మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డిలు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం హాజరైన పార్టీ కార్యకర్తలకు ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## కావలి ఏఎంసి డైరెక్టర్ పవన్‌కుమార్ పై దాడి



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** పట్టణ టిడిపి నాయకులు, కావలి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పవన్‌కుమార్ పై స్తానిక తుమ్మలపెంట రోడ్డులోని డాబా హోటల్ వద్ద ఆదివారం దాడి జరిగింది. బలమైన గాయాల కారణంగా ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది. దాడిచేసిన వారి వివరాలను తెలియజేసేందుకు పవన్‌కుమార్ నిరాకరించడం జరిగింది. టిడిపికి చెందిన వారే దాడి చేసినట్లు సమాచారం. ఒకే పార్టీకి చెందిన వారు దాడులకు పాల్పడడం పలువురు చర్చించుకోవడం జరిగింది.

## టిడిపి నూనత కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి 22 ప్రభాతవార్త :** నెల్లూరు పార్ల మెంటు టిడిపి నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నెల్లూరులోని జిల్లా టిడిపి కార్యాల యంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్య క్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన పలువురు ప్రముఖులను ఆప్యాయంగా సహకరించి పూలబొకే అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. నూతన కమిటీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామలారెడ్డి సందడి




**సంగం మార్చి 22 ప్రభాతవార్త** సంగంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల సందడి చేశారు. నెల్లూరు నుండి ఉదయగిరిలో జరిగే ఓ ప్రవేటు కార్యక్రమానికి వెళ్తూ సంగంలోకెఎం కెప్ వద్ద కారు ఆపిన శ్యామలకు వైసిపి నేతలు స్వాగతం పలికారు. వైసిపి యువజన విభాగం అద్యక్షులు ఊటుకూరు జనార్ధన్‌రెడ్డి, కాఫీ హాబ్ వద్ద వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామలను ఆత్మీయంగా కలిసిన పార్టీ నాయకులు,కార్యకర్తలు కాపీ తాగుతు కార్యకర్తలతో,స్దానికులతో ముచ్చటించారు.

## కళ్లెదుటే నేరం.. కదలని యంత్రాంగం

### ఇన్‌స్టాగ్రాంలో పరిచయమై ఆపై గిరిజన బాలికకు పెళ్లి

**కోట, మార్చి 22 ప్రభాతవార్త** ఓ గిరిజన మైనర్ బాలిక ఇన్‌స్టాగ్రాంలో పరిచయమై ఆపై ప్రేమ కాస్తా పెళ్లికి దారితీసింది. దీంతో ఆ గిరిజన కుటుంబంలో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. కోట మండలం చిట్టేడులో ఓ గిరిజన బాలిక (15) 8వ తరగతి చదువుతూ మధ్యలో మానేసి ఇంటి వద్దే తల్లి దండ్రులతో ఉంటోంది. గత కొన్నిరోజులుగా ఓ యువకుడితో ఇన్‌స్టాగ్రాంలో పరిచయమైంది. దీంతో ఆ యువకుడు ఎవరో తెలియదు, గత ఐదురోజుల క్రితం ఆ బాలిక కనిపించకపోవడంతో తలిదండ్రులు కోట పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలిక తల్లిదండ్రులు, బంధువులు తమ బిడ్డ కోసం కోట పోలీసుస్టేషన్ వద్ద నిరీక్షిస్తున్నారు. అయితే ఆ బాలికను గుంటూరు జిల్లా గురజాలకు చెందిన ఓ యువకుడు పెళ్లి చేసుకున్నట్లు ఎస్ఐకి ఫొటోలు లభించాయి. సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా ఆ యువకుడిని పోలీసులు ఎందుకు తీసుకురాలేకపోతున్నారని విమర్శలు వినవస్తున్నాయి. కాగా, ఐసిడిఎస్ అధికారులు కనీసం ఆ బాలిక తల్లిదండ్రుల వద్దకు వెళ్లి పరామర్శించకపోవడం దారుణమని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో అత్యంత క్రియాశీలకంగా ఉండాల్సిన ఐసిడిఎస్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇన్‌స్టాగ్రాంలో ఫొటోలు బయటకు వచ్చినా తక్షణమే బాధితురాలి వయస్సును నిర్ధారించి చైల్ వెల్ఫేర్ కమిటీ దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత క్షేత్రస్థాయిలో అధికారులపై ఉంది. కానీ, ఇప్పటివరకు ఏ ఒక్కఅధికారి కూడా బాధిత కుటుంబం వద్దకు వెళ్లి విచారణ జరపకపోవడం బాధ్యతరాహిత్యాన్ని ఎత్తిచూపుతోంది.

**నిర్లక్ష్యం వెనుక వివక్ష ఉందా ?** గిరిజన కుటుంబం కావడంతోనే అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా ? అనే ప్రశ్నలు ఇప్పుడు గిరిజన సంఘాల నుంచి వినిపిస్తున్నాయి. నిందితుడు ఏ ప్రాంతం వాడో తెలిసినా అతన్ని పట్టుకోవడంలో జరుగుతున్న జాప్యం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి? ఆబాలిక ప్రస్తుతం ఎక్కడ ఉంది, సురక్షితంగానే ఉన్నదా అనే ఆందోళన తల్లిదండ్రులను వెంటాడుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ఆ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎస్ఐ వివరణ** చిట్టేడుకు చెందిన గిరిజన బాలిక కనిపించకపోవడంపై కోట ఎస్ఐ పవన్‌కుమార్‌ను 'ప్రభాతవార్త'వివరణ కోరగా, ఆ బాలిక ఇన్‌స్టాగ్రాంలో గుంటూరు జిల్లా గురజాల ప్రాంతానికి చెందిన ఓ యువకుడితో పరిచయమై పెళ్లి చేసుకుందని ఫొటోలు వచ్చాయని తెలిపారు.

బాలిక మిస్సింగ్ కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.


## ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - నూతన కమిటీతో టీడీపీ మరింత బలోపేతం
### - 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలి
### - పదవి హోదా కాదు.. అదొక బాధ్యత..
### - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ





**నెల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటరీ పార్టీ నూతన కార్యవర్గ ఎన్నికతో తెలుగుదేశం పార్టీ జిల్లాలో మరింత బలోపేతం అవుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో జరిగిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సీనియర్ నాయకురాలు, టీటీడీ బోర్డు మెంబర్ పనబాకలక్ష్మి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, యన పాల్గొన్నారు. నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా బీద రవిచంద్ర, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఇతర సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వారితో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వేదికపై ప్రమాణ స్వీకారం చేస్తున్న వారందరూ పార్టీకి అంకితభావంతో పనిచేసిన సాధారణ కార్యకర్తలేనని, 1992లో అల్లూరు తెలుగు యువత కార్యదర్శిగా బీద రవిచంద్ర రాజకీయ ప్రస్థానం ప్రారంభించారన్నారు. టీడీపీ కార్యకర్త అంటే క్రమశిక్షణకు మారుపేరని, పార్టీలో కార్యకర్తే అధినేత అన్నారు. ప్రస్తుతం అందరి బాధ్యత ఒకటేనని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. అనుభవం ఉన్న పార్టీ నాయకులతో కమిటీ ఏర్పడిందని, ఈ అనుభవం పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందన్నారు. 2029లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ పట్ల అంకితభావం, అపార అనుభవం ఉన్న నాయకులకు బాధ్యతలు అప్పగించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. వారితో పాటు ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా టిడిపి కార్యవర్గ సభ్యులందరిని ఆమె అభినందించారు. కార్యకర్తలను కాపాడుకుంటూ తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అనిర్వచనీయమన్నారు. అన్న ఎన్టీఆర్ 43 ఏళ్ల క్రితం స్థాపించిన తెలుగుదేశం పార్టీని కార్యకర్తలే ముందుండి నడిపించేలా తీర్చిదిద్దిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారిదేనన్నారు. ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన పేర్లను సైతం క్షుణ్ణంగా పరిశీలించి సమర్థులైన వారికే చంద్రబాబు నాయుడు పార్టీ బాధ్యతలు అప్పగించారని ఆమె పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో పదవి అనేది కేవలం ఒక హోదా కాదని, అది ఒక పెద్ద బాధ్యతగా ఆమె తెలిపారు. యువ నాయకులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పార్టీకి, కార్యకర్తలకు మధ్య వారధిలా నిలుస్తున్నారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇస్తున్నారన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గరుడవాహనంపై శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి

### అంగరంగ వైభవంగా కళ్యాణం

**సంగం మార్చి 22 ప్రభాతవార్త** సంగం మండలం ఉడహౌస్‌పేట గ్రామంలో శ్రీశ్రీదేవి ,భూదేవి సమేత చెన్నకేశవస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న ఉగాది ఉత్సవాలలో భాగంగా స్వామి వారు గరుడవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు.అనంతరం శ్రీదేవి,భూదేవి సమేతుడైన శ్రీ చెన్నకేశవస్వామి వారికి అంగరంగ వైభవంగా కళ్యాణంజరిగింది.





కళ్యాణం అనంతరం భక్తులక తీర్ద ప్రసాదాలు అందజేశారు.